## అంబేద్కర్ స్మృతి వనంలో శర వేగంగా నిర్మాణపు పనులు!

### ఎంపీ నిధులతో పనులు ప్రారంభం

**అమరాపురం డిసెంబర్ 28 ప్రభాతవార్త**



పనులు పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతి వనం నందు శరవేగంగా నిర్మాణపు పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా అంబేద్కర్ స్మృతి వనము నిర్మాణమునకు ఎంపీ పార్థ సారథి నిధుల క్రింద మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలా చొరవతో ప్రహరీ గోడ నిర్మాణమునకు ఐదు లక్షలు, డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణ కు 12 లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు అంబేద్కర్ స్మృతి వనం నూతన అధ్యక్షుడు ఉదుగురు శివకుమార్, స్మృతి వనం గౌరవ అధ్యక్షులు ఏ. నారాయణ, ఆర్ .జయకుమార్ తెలిపారు. పనుల పరిశీలనలో అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, డైరెక్టర్ మారన్న లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్మృతి వనంలో చేపట్టబోయే కార్యక్రమాలపై నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ శృతి వనం నందు అంబేద్కర్ కన్వర్షన్ హాల్‌తోపాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల నిరుపేద విద్యార్థులకు నాలెడ్జ్ సెంటర్, అంబేద్కర్ ఐడియాలజీ తో పాటు కెరియర్ గైడెన్స్ వంటి సేవా కార్యక్రమాలను భావితరాల విద్యార్థులకు చేయూతనివ్వాలని లక్ష్యంతో కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం ద్వారా ఎంఎస్ ఎమ్ఈ పథకాలపై అందించే రుణాల మంజూరు చేయించుట కొరకు త్వరలో స్మృతి వనంలో ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు వారు పేర్కొన్నారు.

## పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక



పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికలోని ఓ దృశ్యం

**రామగిరి, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

కుంటిమద్ది జడ్పీ హైస్కూల్‌లో 2005-06 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు అపూర్వ కలయిక కార్యక్రమంలో భాగంగా పూర్వ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మా తోటి విద్యార్థుడు ఉప్పర నరేష్ అనారోగ్యపరంగా తొమ్మిది సంవత్సరాల నుండి మంచంపై ఉన్నాడు. మా తోటి పూర్వ విద్యార్థి విద్యార్థినులు ఉపాధ్యాయులు అందరూ కలసి గెట్ టు గెదర్ సందర్భంగా 90,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కుంటిమద్ది చుట్టుప్రక్కల పల్లెలోని తోటి, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనానరు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు నారాయణప్ప, సురేష్ రెడ్డి, జి.రామాంజనేయులు, ఓబులేసు, వెంకట స్వామి,పద్మావతి పాల్గొన్నారు. వీరికి విద్యార్థిని,విద్యార్థులు ఘనంగా దుశ్యాలువాతో సన్మానాలు చేశారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని సంతోషంగా తరగతిగదుల్లో జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేరుకుపోయిన డ్రైనేజీని శుభ్రం చేయించి..సొంత డబ్బులతో పైప్ లైన్ వేయించిన యువత

**అగళి డిసెంబర్ 28 ప్రభాతవార్త**



డ్రైనేజీ తవ్వించి పైపును వేయించిన యువత భాస్కర్

మండల పరిధిలోని రామాపురం గ్రామంలో పేరుకుపోయిన డ్రైనేజీని ఎంత చెప్పినా సంబందిత అధికారులు పట్టించుకోకపోవడంతో తన సొంత డబ్బులను ఖర్చుపెట్టి భాస్కర్ తన మిత్రులతో కలిసి డ్రైనేజీని శుభ్రం చేయించడంతోపాటు జెసిబితో పైప్‌లైన్‌ను తవ్వించి ఆ డ్రైనేజీకి ప్లాస్టిక్ పైపులను వేయించారు. ఇంటి ముందు డ్రైనేజీ శుభ్రం చేయించకపోవడంతో అపరిశుభ్రత చెత్తా చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుందని సంబంధిత అధికారులకు సంబంధిత అధికారులకు విషయం తెలిపినా ఎంతకీ స్పందించకపోవడంతో డ్రైనేజీని శుభ్రం చేయించి తన సొంత డబ్బులతో పైప్ లైన్ వేయించుకున్నామని యువ నాయకుడు భాస్కర్ తెలిపారు. గ్రీన్ అంబాసిడర్‌లు చెత్తాచెదారాన్ని తొలగిస్తారని వారికి కష్టాన్ని గుర్తించి ఇదే తెలుగు యువత నాయకుడు భాస్కర్ వారిని సన్మానించి గత మూడు నెలల క్రితం బట్టలను సైతం అందించారు. ఇలాంటి యువకులు ముందుకు వచ్చి ఇలాంటి మంచి పనులు చేస్తున్నాడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## యాదవుల ఐక్యత చాటుదాం రాజకీయ వాటాను సాధిద్దాం

### యాదవ సంఘం మండల నాయకులు

**సోమందేపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త**



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మండల యాదవ సంఘం నాయకులు

గ్రామస్థాయి నుండి యాదవుల ఐకమత్యంతో ప్రతి ఒక్కరిని కలుపుకొని రాజకీయ వాటాను సాధిద్దాం అంటూ మండల యాదవ సంఘం అధ్యక్షులు మహేష్ యాదవ్ పిలుపునిచ్చారు ఆదివారం మండల కేంద్రంలోని హిందూపూర్‌రోడ్డు శ్రీకృష్ణుడుగుడి, కళ్యాణం మండప నిర్మాణం ప్రాంతంలో యాదవుల సమావేశం నిర్వహించుకొని ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి ప్రతి ఒక్క కుటుంబ యాదవలను ఐక్యం చేసుకొని స్థానిక ఎన్నికల్లో ఎక్కువ శాతం ఉన్న ప్రాంతాలలో యాదవులకే ఓటు బ్యాంకు తో పాటు రాజకీయ వాటాను కేటాయించడానికి ముందుకు సాగుతామని తెలియజేశారు పుట్టపర్తి లో గణేష్ సర్కిల్ సాయిరాం కళ్యాణ మండపంలో 7నియోజకవర్గాల జిల్లా యాదవుల ఆత్మీయ సమావేశానికి వందలాది మంది బయలుదేర వెళ్తున్నామని వివరించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జి మహేష్ యాదవ్ ,ఉపాధ్యక్షులు అమరప్ప యాదవ్ ,ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, మాజీ ఉపాధ్యక్షులు ముత్యాల యాదవ్, మాజీ కోశాధికారి ధనప్ప యాదవ్,రాజగోపాల్ యాదవ్, యూత్ కమిటీ నాయకులు నాగరాజ్ యాదవ్, ఎల్ఐసి అంజి యాదవ్,ఓబులేష్ యాదవ్ ,మురళి యాదవ్, ఉపేంద్ర యాదవ్,నాయకులు రామ్మోహన్ యాదవ్ ,మారుతి యాదవ్, హనుమంతు యాదవ్ తదితరులు పెద్ద ఎత్తున ఉన్నారు.

## పేకాట స్థావరంపై దాడి చేసిన పోలీసులు

**గుడిబండ డిసెంబర్ 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిగుతుర్పి గ్రామంలో పేకాట స్థావరం పై ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప తన సిబ్బందితో కలిసి దాడి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిగతుర్పి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పేకాట స్థావరం పై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని,మిగతా తొమ్మిది మంది తప్పించుకొన్నారని వారికోసం గాలిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ముగ్గురు వ్యక్తుల వద్ద నుండి 6700 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప తెలిపారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్నదే లక్ష్యం

### విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్

**ధర్మవరం రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త**




మెరుగైన విద్యుత్ కోసం పరిశీలన చేస్తున్న ఎస్ఈ

విద్యుత్ వినియోగదారులకు సురక్షితమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు నిరంతర సరఫరా అందించాలనే లక్ష్యంతో…ధర్మవరం నియోజకవర్గం మరియు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అభివృద్ధి పనులు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఏపీఎస్‌పీడీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, జిల్లా విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పట్టణంలో పరిశీలనలు చేశారు. పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్, కాలేజ్ సర్కిల్, కళా జ్యోతి సర్కిల్,తదితర పరిసర ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, తీగలు, నియంత్రికలను ఎస్ ఈ పరిశీలించారు. పనుల వివరాలకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతిపాదిత విద్యుత్ అభివృద్ధి పనుల్లో ముఖ్యంగా చిన్న ఎత్తు మరియు శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల, స్తంభాలు మార్పిడి, ఎల్టీ / హెచ్టీ లైన్ల బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. దీంతోపాటు అసురక్షిత మరియు ఆటంకాలుగా ఉన్న ప్రాంతాల నుండి విద్యుత్ లైన్ల మార్పు చేస్తామన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు, కొత్త నియంత్రికలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అల్ప విద్యుత్ నివారణ చర్యలు తీసుకొని వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించడమే ప్రణాళికల యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా విద్యుత్ అంతరాయాలు తగ్గించడం, వోల్టేజ్ సమస్యలను పరిష్కరించడం, ప్రజల భద్రతను మెరుగుపరచడంతో పాటు, గృహ, వాణిజ్య మరియు వ్యవసాయ వినియోగదారుల పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పనులను ప్రజాహిత దృష్ట్యా త్వరితగతిన చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించగా, అవసరమైన పరిపాలనా అనుమతులు మరియు బడ్జెట్ కేటాయింపుల కోసం చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ వివరించారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు నిరంతర, సురక్షిత మరియు విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఏపీఎస్‌పీడీసీఎల్ కట్టుబడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం విద్యుత్ శాఖ డి, ఈ శివరాం, ఏడి లక్ష్మీనరసింహారెడ్డి ఏఈలు నాగభూషణం, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే ఉపాధ్యాయులకు పని భారం తగ్గింది

### మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త**




యుటిఎఫ్ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లోని ఉపాధ్యాయులకు పనిబారం తగ్గించామని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. ఉపాధ్యాయ సమస్యలు తమ దృష్టికి తెస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మడకశిర పట్టణంలోని ఆదివారం ఆర్ అండ్ బి అతిథిగృహం లో ఉపాధ్యాయులు నిర్వహించన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఫెడరేషన్ 4వ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి . యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ: ఉపాధ్యాయుల యొక్క సమస్యల పరిష్కారంతో అండగా నిలబడతామన్నారు, గతంలో మడకశిర నియోజకవర్గంలో ఉన్న ఉపాధ్యాయుల కోసం మడకశిర పట్టణంలో ఉపాధ్యాయ భవన నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన సమయంలో జీరో వన్ జీరో హెడ్ ద్వారా ఉపాధ్యాయులకు జీతాలను ఇవ్వడం గురించి ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేశామన్నారు, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఉపాధ్యాయుల పని భారం తగ్గించి ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులను కేవలం పాఠశాలలో బోధించడానికి మాత్రమే పరిమితం చేసే విధంగా విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కృషి చేయడం జరిగింది, పాఠశాలలో రాజకీయాలకు తావు లేకుండా మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మాత్రమే ఉండే విధంగా విధి విధానాలు కూటమి ప్రభుత్వంలో రూపొందించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకున్న సమస్యల గురించి తమ దృష్టికి తీసుకొస్తే ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మాత్యులు లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు. తాలూకా అధ్యక్షులు భూతన్న. యుటిఎఫ్ నాయకులు మహాలింగప్ప . జోగప్ప . యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

## ఏ చిన్న నేరాల్లో పాల్గొన్న చర్యలు తప్పవ్

**ధర్మవరంటౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త**



రౌడీషీటర్లకు, అనుమానితులకు కౌన్సిలింగ్ ఇస్తున్న వన్ టౌన్ సీఐ

ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఏ చిన్న ఏనేరాల్లో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ రౌడీషీటర్లకు, అనుమానితులను హెచ్చరించారు. ఆదివారం వన్ టౌన్ పరిధిలోని రౌడీషీటర్లకు, కేడీలకు, అనుమానితులకు ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని సీఐ తెలిపారు. పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చర్యలు తప్పవన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించండి

**బత్తలపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త**



రామాపురం గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సోమశేఖర్

రోడ్డు భద్రతా నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలని బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ గ్రామస్తులకు. సూచించారు. శనివారం రాత్రి మండలంలోని రామాపురం గ్రామంలో గ్రామసభను నిర్వహించి పలు ఖిఅంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఎలాంటి నేరాలకు పాల్పడుతున్నారో వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్డుపైకి పంపవద్దన్నారు. సైబర్ నేరాలు, ఫేక్ కాల్స్ తదితర వాటిపైన అవగాహన కల్పించారు. ఈ గ్రామసభలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారం ఉందని దౌర్జన్యంచేసి ప్రైవేటు ఆస్తులను లాక్కోవద్దు

### -విశ్వేశ్వరరెడ్డి గురించి అవాకులు చవాకులు పేలితే సహించం

### -విలేఖరుల సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**ఉరవకొండ, డిసెంబరు 28 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారం ఉందని దౌర్జన్యం చేసి ప్రైవేటు ఆస్తులను సైతం లాక్కోవాలని చూస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి యం.బసవరాజు, పార్టీ మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, రూరల్ మండల కార్యదర్శి జి.ఎర్రిస్వామిరెడ్డి, నాయకులు డిష్ సురేష్, చిన్నముష్టూరు నరేష్ మండిపడ్డారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వేల్పుమడుగు గ్రామంలోని 21.5 ఎకరాల భూమి యజమాని జయకుమార్‌తో కలిసి వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఏనాడూ అక్రమాలకు వంతుపాడరని న్యాయంఎక్కడుంటే అక్కడే ఉంటారన్నారు. రైతు జయకుమారే సదరు భూమికి యజమాని అని రెవెన్యూ అధికారులు, కోర్టులు సైతం ఉత్తర్వులు వెలువరించినా అధికార పార్టీకు చెందిన నాయకులు దేవుని మాన్యం అని మొండిగా వ్యవహరిస్తూ అందరినీ తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. విశ్వేశ్వరరెడ్డి పేరును ఉచ్చరించడానికి కూడా అర్హతలేనివారు కొందరు నేడు ఆయన్ను, కుటుంబ సభ్యులను విమర్శిస్తున్నారని తమ వెనుకాల అధికారం ఉందని అవాకులు, చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. 2023లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొడికి గోవిందు అల్లుడైన జయకుమార్ భూమిని కొనగోలు చేసి పంటలు సాగు చేస్తే 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే సదరు భూమిపై లేనిపోని వివాదం సృష్టించి రైతు కుటుంబం భూమిలోకి వెళ్లకుండా ఇబ్బందులు సృష్టిస్తున్నారని వాపోయారు. అది నిజంగా దేవుని మాన్యం భూమి అయితే వాటికి సంబంధించిన రికార్డులు బయటపెట్టి కోర్టుల ద్వారా హక్కు పొందవచ్చని అంతేగాని అధికారాన్ని అడ్డుపెట్టుకొని దౌర్జన్యం చేయరాదన్నారు. నియోజకవర్గానికి ఒక్కసారి ఎమ్మెల్యే అయిన విశ్వేశ్వరరెడ్డి నియోజకవర్గంలో కేవలం ఐదేళ్లలో వేలకోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అభివృద్ధి గురించి చర్చకు తాము సిద్ధమన్నారు. బాధిత రైతు జయకుమార్ మాట్లాడుతూ 21.05 ఎకరాల భూమిని తాను కష్టార్జితాన్ని ధారపోసి కొనగోలు చేస్తే పంట కోతను అడ్డుకోవడం దారుణమన్నారు. రైతు భూమిని రాజకీయం చేసి లబ్ధిపొందాలని చూడటం భావ్యం కాదన్నారు. తాను ఎక్కడో బెంగళూరులో ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నానని భూమిని తన మామ గోవిందు చూసుకొంటుండటం, ఆయన వైఎస్సార్‌సీపీ నాయకుడు కావడమే నేరమైపోయిందని అవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు కొడికి గోవిందు, జోగి వెంకటేష్, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, విడపనకల్లు సుంకన్న, వడ్డే ఆంజినేయులు, ఆరే రాజశేఖర్, బి.మల్లికార్జున, కురుబ ప్రకాష్, వేమయ్య, పచ్చి రవి, కమ్మటి రామాంజినేయులు, గందోడి మారేష్ బూదగవి ధనుంజయ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎంపిక



ఏ పి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ నూతన కార్యవర్గం దృశ్యం

**పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 28, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా స్థాయి ఎన్నికలను శ్రీసత్యసాయి జిల్లా కలెక్టరేట్ యందు ఎన్నికల అధికారి ఆర్‌యన్ దివాకర్‌రావుఆధ్వర్యంలో నిర్వహించారు. సదరుఎన్నికలో హిందూపురం డిప్యూటీతహశీల్దార్ ఎస్‌హెచ్ మైనుద్దీన్‌ని జిల్లాఅధ్యక్షులుగా, పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్యాలయంనందు డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న వి.గిరిధర్‌ను అసోసియేట్ అధ్యక్షులుగా, పుట్టపర్తి డిప్యూటీ తహశీల్దార్ బి.వి. కల్యాణ చక్రవర్తిని సెక్రటరీగా ,కుర్ర శ్రీకాంత్‌ని కోశాధికారిగా, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలియజేశారు.

## ఉప్పర సగర కార్పోరేషన్ డైరెక్టర్‌కు ఘన సత్కారం

**లేపాక్షి, డిసెంబర్ 28 ప్రభాతవార్త**



ఉప్పర సగర కార్పోరేషన్ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో రాష్ట్ర ఉప్పర సగర డెవలప్‌మెంట్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ మనీప్రియను లేపాక్షి జనసేన మండల అధ్యక్షులు బాలాజీ గౌడ్, బిజెవైఎం రాజు తదితరులు ఆదివారం ఘనంగా సత్కరించారు. మనీప్రియ లేపాక్షికి వచ్చినసందర్భంలో జనసేననాయకులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ ఉప్పరసగర కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నతస్థాయి వరకు చదివించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురేష్, పవన్, నవీన్, నరేష్, పాల్గొన్నారు.

## చైర్మన్ నరసింహ యాదవ్ ను సన్మానించిన గోరంట్ల శ్రీకాంత్ యాదవ్

**గోరంట్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త**



జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన అఖిలభారత యాదవ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ను గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకాంత్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్ చైర్మన్ నరసింహ యాదవ్ ను పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

**బుక్కపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

బుక్కపట్నం మండల పరిధిలోని సిద్దరాంపురం, గునిపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అశోక్ అనే యువకుడికి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు పోలీసుల అందించినమేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన అశోక్ అనే యువకుడు ముదిగుబ్బ నుండి బుక్కపట్నం వైపు వస్తుండగా, బుక్కపట్నం నుండి కడప వైపు వెళ్తున్న సిమెంట్ ట్యాంకర్ లారీ పరస్పరం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో కారునుజ్జునిజ్జు కావడంతో డ్రైవింగ్ చేస్తున్న అశోక్ అందులో ఇరుక్కుపోయాడు. అటువైపు వెళుతున్న వాహనచోదకులు ఇది గమనించి వెంటనే తీసి 108 వాహనంలో బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై బుక్కపట్నం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## స్నేహం విలువ…స్నేహంలోని ఆప్యాయత వెల కట్టలేనిది

### - 2004-05 నాటి పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

### - గోరంట్ల బాలుర హైస్కూల్ ఆవరణలో…ఘనంగా పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

### - స్నేహం విలువ గురించి అద్భుతంగా ప్రసంగించిన నాటి స్టూడెంట్ నేటి బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ

**గోరంట్ల, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న పూర్వ విద్యార్థి లక్ష్మినారాయణ

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం బాలుర ఉన్నత పాఠశాలలోని ఆడిటోరియంలో అపూర్వ కలయిక నిర్వహించారు, గత కొన్ని నెలలుగా కష్టపడి స్నేహితులతో చర్చించి, అపూర్వ కలయిక ద్వారా ఒకే వేదికపై విద్యార్థులు కలసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని, ఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకుని ఆనందంగా జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం అప్పటి గురువులు రామచంద్రారెడ్డి, మాధవిలత, భాస్కర్‌రెడ్డి, శ్రీధర్,



పూర్వపు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

జయచంద్రారెడ్డి, జనార్దన్‌రెడ్డి, లక్ష్మీనరసింహ, ఉమాదేవి, అమీర్, శంకర, కుల్లాయరెడ్డి, ప్రకాష్, లక్ష్మీపతి, చెన్నకృష్ణారెడ్డి, తదితరులను ఘనంగా శాలూలు, పూలమాలలతో పాటు నూతన దుస్తులను అందచేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. గురువులు మాట్లాడుతూ ఇప్పటికీ 10వ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో పాటు వినయం, విధేయతతో తమను గుర్తించి ఆప్యాయంగా తమకు విద్యార్థుల సమావేశానికి ఆహ్వానించి సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బిజెపి మండల కన్వీనర్ బోయ లక్ష్మినారాయణ, గాండ్ల శ్రీనాథ్, గోపీనాథ్, సింగిరి శ్రీనివాసులు, రియాజ్, జబి, వెంకటేష్, అజ్మతుల్లా, దివాకర్‌రెడ్డి, శ్రీకాంత్,మునాఫ్, బాలు, బండ్లశివ, ఓబుల్‌కుమార్, నరేష్, చైతన్య,కలీం,లోకేష్, షబ్బీర్,మునాఫ్,షఫీతోపాటు టెన్త్‌బ్యాచ్ పాల్గొన్నారు.

## రేపు కొత్త పాళ్యం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు

**మడకశిర డిసెంబర్ 28 ప్రభాతవార్త:**



ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు

మడకశిర నియోజక వర్గంలోని రోళ్ల మండల పరిధి లోని కొత్త పాళ్యంలో రేపు మంగళవారం రోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో ఉత్తర ద్వార దివ్య దర్శనం ఉంటుందని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు జి. గోవిందరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. తెల్లవారు జామున 300 గంటల కు సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, ఆరాధన, తోమాలసేవ, నే వేద్యం, శాత్తుమొరై, మహా మంగళ నీరాజనం, ఉదయం 600 గంటల నుండి శ్రీ వారి ప్రాకారోత్సరం జరుగునని తెలియజేశారు. అనంతరం శ్రీవారి ఉత్తర ద్వార దర్శనం వుంటుందని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి క్రృపకు పాత్రలు కావలయునని కోరుచున్నామని వారు తెలియచేశారు.

## టిడిపి అధికార ప్రతినిధిని సత్కరించిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్

**లేపాక్షి, డిసెంబర్ 28 ప్రభాతవార్త**



ఆనంద్‌కుమార్‌ను సత్కరించిన కరణం రామానందన్

తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి, ప్రస్తుత టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్‌ను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్, దుర్గానానిలు ఆదివారం ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆనంద్‌కుమార్ సాధారణ కార్యకర్త స్థాయి నుంచి అధికార ప్రతినిధి స్థాయి వరకు గుర్తింపు పొందినట్లు కరణం రామానందన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సీనియర్ నాయకులను గుర్తించి వారికి తగిన పార్టీ పదవులలో నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టిడిపి అధికార ప్రతినిధిగా ఆనంద్‌కుమార్ పార్టీ అభివృద్ధికి మరింత పనిచేస్తారని చైర్మన్ ఆకాంక్షించారు.

## హోరెత్తిన భక్త కనకదాసు జయంతోత్సవాలు

### నవయుగ వైతాళికుడు భక్త కనకదాసు

**పరిగి డిసెంబర్ 28(ప్రభాత వార్త )**



జ్యోతులు,బోనాలతో మహిళలు గ్రామస్థులు

సత్య సాయి జిల్లా పరిగి మండలం లోని, పరిగి, కాలువపల్లి గ్రామాలలో భక్త కనకదాసు జయంతోత్స వాలను ఘనంగా నిర్వహించారు కర్ణాటక రాష్ట్రంలోని హావేరి జిల్లా బాడ గ్రామం లో జన్మించి వ్యాసతీర్థుల శిష్య పరంపరలో ఒక యోధుడు ఆధ్యత్మీకుడిక మారి తన రచనలు సంకీర్తనలతో ప్రజలను మేల్కొలిపి సమస్త మానవాళి ముక్తికి భక్తి మార్గం అనుసరణీయం అని అదేవు న్ని తనవైపు తిరిగేలా చేసి, అస్పృశ్యత పైన గ్రామ గ్రామన తన గానం తో ప్రజలలో చైతన్యాన్ని తీసుకువచ్చిన ఒక నవ యుగ వైతాళికుడిగా వెలుగొందారని తెలియజేశారు, అనంతరం పరిగి గ్రామంలో జయంతోత్స వాలలో మహిళలు జ్యోతు లు, బోనాలతో పాత బీరప్ప దేవాలయం నుండినూతన బీరలింగేశ్వరా దేవాలయం వరకు పెద్దఎత్తున్న ఊరేగింపుగా బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు,గో రవయ్య ల నృత్యయాలు, కీలు బొమ్మల నృత్యాలతో, కనకదాసు కీర్తనలతో అధ్యంతం అలరించాయి, ఈ కార్యక్రమంలో, అశ్వర్థ నారాయణ, లోకేష్,కురుబకుల భాందావులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు కాలువపల్లి గ్రామంలో అంగరణ వైభవంగా భక్తకనక దాసు ఉత్స వాలు అతిథులుగా మండల కన్వీనర్ ఎస్ న్ గోవిందరెడ్డి,తెలుగు యువత జిల్లా కార్యదర్శి డీ న్ ప్రవీణ్ రెడ్డి,పరిమళ, తిలక్, తదితర, నాయకులు పాల్గొని కనక దాసు విగ్రహానికి పూలమాలలు వేసి తమ భక్తిని చాటుకొన్నారు.

## అమిలినేని త్రయాక్ష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సవిత



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే మనవడు పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మంత్రి సవితమ్మ

కళ్యాణదుర్గం డిసెంబర్ 28 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు మనవడు, అమిలినేని యశ్వంత్ తనయుడు అమిలినేని త్రయాక్ష్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆహ్వానంతో రాష్ట్ర బీసీ, చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు. ఆదివారం రాత్రి ఎమ్మెల్యే స్వగృహం బృందావనం విచ్చేసి చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయస్థాయి క్రీడా పోటీలకు రిషి విద్యాలయ విద్యార్థిని ఎంపిక..!

ధర్మవరం రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త



జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన సిరి

రిషి విద్యాలయం నందు ఏడో తరగతి చదువుతున్న సిరి అనే విద్యార్థిని ఇటీవల రాష్ట్రస్థాయి అంతర్ జిల్లా డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాల కావలిలో జరిగిన షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు విజయం సాధించి విధితమే..రానున్న జాతీయ స్థాయి పోటీలు మహారా ష్ట్రసోలాపూర్‌లో జరగనున్నా పోటీలకు రిషి పాఠశాల విద్యార్థిని సిరి ఎంపికైనట్టు ఆ పాఠశాల ప్రిన్సిపల్ స్వరూప సింగ్ ద్వారా ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే లక్ష్యంతో రిషి విద్యాలయ పాఠశాల నిరంతరం ప్రోత్సాహం అందిస్తోందని ఆమె తెలిపారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన పాఠశాల విద్యార్థిని సిరి పాఠశాల యాజమాన్యం అభినందిస్తూ..డీన్ భాస్కర్ రెడ్డి,,సీఏఓ రవీంద్ర , వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి, ఏ.ఓ రంగారెడ్డి సిరిని అభినందించి, జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## బాల్యవివాహాలు సమాజానికి అనార్థాలు

డి.హిరెహాళ్ డిసెంబరు 28 ప్రభాతవార్త



చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి



రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై

బాల్య వివాహాలు చేయడం వల్ల సమాజానికి తీరని అనార్థాలు జరుగుతాయన్న అంశాన్ని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి అవగాహన సదస్సులో ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివా రం రాత్రి డి.హిరెహాళ్ మండలం మురిడీ గ్రామంలో ఆంజనే యస్వామి ఆలయ ఆవరణలో ఎస్సై సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలకు అవగా హన సదస్సు నిర్వ హించి చట్టాలన్న పలు చట్టాలపై అవగాహన కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన నేరాలు అదుపునకు చేపట్టాల్సిన జాగ్రత్తలు తెలియ జేస్తూ ప్రజలు గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు, ముఖ్యంగా యువకులు సైబర్ క్రైమ్ విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్ ఐ హెచ్చరించారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోక్సో చట్టాలు విధి విధానాలను ఎస్సై ప్రజలకు వివరించారు. బాల్యవివాహాలు చేసి వారి బంగారు భవిష్యత్తును కష్టాలపాలు చేయొద్దని ఈ వివాహాల వల్ల బాలుల జీవితాలు బుగ్గిపాలవుతాయని తల్లిదండ్రులు ఇలాంటి వాటిని ప్రోత్సహించరాదని విస్మరిస్తే చట్టపరమైనచర్యలు తప్పవని ఎస్సై తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, రోడ్‌భద్రత నియమాలు పాటించలని దీంతో ప్రమాద సమయంలో ప్రాణాపాయం నుండి బయటపడే అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన చెప్పారు. మొబైల్ లో వచ్చే ఫేక్ ఫైళ్లను ఓపెన్ చేయడం వల్ల సైబర్ ఫ్రాడ్‌కు గురవుతున్నారని తెలియపరచి సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. మంచు కారణంగా తెల్లవారుజామున ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అతివేగం ప్రమాదకరమని వివరించి సూర్యోదయం అనంతరం ప్రయాణం సాగించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల పరిధిలోని రౌడీ షీటర్ల ను స్టేషన్ కు పిలిపించి సత్ప్రవర్తనతో మెలగాలని గొడవలకు దూరంగా ఉండాలని హెచ్చరించి పంపినట్లు ఎస్సై చెప్పారు.

## పార్టీ కోసం కష్టపడిన నాయకులకు గుర్తింపు తథ్యం

అమరాపురం డిసెంబర్ 28 ప్రబాతవార్త

మండలకేంద్రంలో వి. అగ్రహారం తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎంపికైన రత్నమ్మ నరసింహామూర్తి ల సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కష్టపడి పార్టీ కోసం పనిచేసే నాయకులకు ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందని అదే కోవలో రత్నమ్మ నరసింహామూర్తిచెందిన వారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలక్లస్టర్ కన్వీనర్ టిడిపి యువ నాయకుడు అగ్రహారం నవీన్ ,సర్పంచ్ ధనుంజయ, మాజీ సర్పంచ్ క్రిష్టప్ప, మాజీ వైస్ సర్పంచ్ ఈరన్న, సీనియర్ నాయకులు వసంతరాజ్, గొల్ల క్రిష్టప్ప, తాలూకా ఏస్ సిసెల్ కార్యదర్శి ధనుంజయ, రామలింగ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలిగా ఓబులమ్మ

సోమందేపల్లి డిసెంబర్ 28 ప్రభాత వార్త



ఏకగ్రీవంగా జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు ఓబులమ్మ

అఖిలభారత యాదవ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలుగా ఓబులమ్మను రాష్ట్ర, జిల్లా యాదవ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికల చేయడం జరిగింది ఆదివారం పుట్టపర్తి గణేష్ సర్కిల్ సాయి ఆరం కళ్యాణ మండపం నందు అఖిలభారతం యాదవ ఆత్మీయ మహాసభ నిర్వహించుకోవడం కార్యక్రమానికి ముఖ్యులుగా రాష్ట్ర, జిల్లా యాదవ సంఘం నాయకులు హాజరయ్యారు జిల్లాలోని పలు మండలాల యాదవ సంఘ నాయకులు కుల బంధువులు వేలాది మంది హాజరయ్యారు అందరు సమక్షంలో హిందూపురం టీచర్ కొండన్న భార్య ఓబులమ్మను ఏకగ్రీవంగా అందరి సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రతిపాదించగా అందరి ఆమోదంతో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం జరిగింది ఆమెకు పలువురు అభినందనలు తెలియజేశారు జిల్లావ్యాప్తంగా ఉద్యోగ, యాదవ మహిళల సంఘాలను ఏర్పాటు చేయడానికి తమవంతుగా కృషి చేస్తానని మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా తెలియజేశారు తమను ఏకగ్రీవంగా ఎన్నికచేయడంఎంతో ఆనందదాయకంగా ఉందని అందుకోసం అక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు , కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లాలోని ఏడు నియోజకవర్గాల మండలాల యాదవ సంఘం నాయకులు వేలాది పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా వేడుకలు

బత్తలపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త



పెద్దమ్మ ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షణలు చేస్తున్న మహిళలు

మండల కేంద్రమైన బత్తలపల్లి వడ్డెర కాలనీలో వెలసిన పెద్దమ్మ ఆలయంలో గత మూడు రోజులుగా కాలనీవాసులు నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టా వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా వేదపండితులు మంజునాథశర్మ ఆధ్వర్యంలో గణేష్కర్మ, శ్రీవస్తశర్మ. ఇతేషశర్మ, వంశీకర్మలచే వైభవంగా పూజా కార్యక్రమాలను, హోమాలను నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి సమయంలో బొడ్రాయిలను కాలనీ చుట్టూ ఐదు ప్రాంతాలలో ప్రతిష్టించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలను అనంతరం విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ కార్యక్రమం ఆదివారం తెల్లవారుజాము వరకు నిర్వహించారు. ఆదివారం ఉదయం కాలనీలోని మహిళలు పెద్దమ్మ ఆలయానికి ప్రతి ఇంటి నుంచి నైవేద్యంగా తీపి అన్నంను చేసుకొని ప్రత్యేక కుండలో బోనాలు తీసుకువచ్చి, ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి నారికేళాలను సమర్పించారు. తదుపరి అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను విజయవంతం చేయండి

కనేకల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు

సిఐటియు ఆల్ ఇండియా మాసభ లను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు మహాసభలను జయప్రదం చేయలని చేపట్టిన జీప్ జాతర కనేకల్ మండలానికి చేరుకున్న జీపు జాతర ఆదివారం కనేకలకు చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఎం కనేకల్ మండల కార్యదర్శి కోరి నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ జనవరి 4న విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభలను విజయవంతం చేసేందుకు కార్మిక వర్గానికి పిలుపు ఇచ్చామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో అష్ట కష్టాల పైన ఎన్నో పోరాటాల పైన పుట్టిన సంగం సిఐటియు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆర్ వి నాయుడు కోశాధికారి నాగమణి అంగన్వాడి ఆశ వర్కర్ హమాలి ఆశవర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం

- భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమం

ఉరవకొండ, డిసెంబరు 28 ప్రభాతవార్త



అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణానికి చెందిన అన్నదాన కార్యక్రమం శాశ్విత దాత గన్నేరు అంజలి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మాలదారులకు అన్నదాన కార్యక్రమం (బిక్ష) జరిగింది. ఉదయం అయ్యప్పస్వామి మూలవిరాట్‌కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడిపూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అన్నదాన సేవా సమితి బాధ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న అన్నదాన కార్యక్రమానికి నున్నా బాలాజీ, ఉల్లిగడ్డల వలిసాహెబ్, మీనుగ లాలుస్వామి, మల్లికార్జున, భాస్కర్, మారుతి, కార్తీక్ తదితరులు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవా సమితి బాధ్యులు మీనుగ వెంకటేశులు, తొండ్లంరాము,నాగముని,ప్రియతమ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.బి.మర్రిస్వామికు ఘన సన్మానం

-మరిన్ని పదవులు అలంకరించాలన్న ఆలుమత కురుబలు



టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.బి.మర్రిస్వామిను సన్మానిస్తున్న కురుబలు

ఉరవకొండ, డిసెంబరు 28 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన కూడేరు మండలం జయపురం గ్రామానికి చెందిన కె.బి.ఎర్రిస్వామిను కూటమి పార్టీలకు చెందిన ఆలుమత కురుబలు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో జరిగిన కార్యక్రమంలో కె.బి.మర్రిస్వామిను షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కురుబ సామాజికవర్గానికి చెందిన కె.బి.మర్రిస్వామి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కె.జె.కుళ్లాయప్ప, బీజేపీ లాలెప్ప, చాబాల ఈశ్వరయ్య, చాబాల గోపాల్, పులీంద్ర, కమాటం శీనప్ప, రమేష్, బాల ఈశ్వరయ్య, సదానంద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ధర్మవరంటౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త



జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రపంచంలోనే అత్యంత బలమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. దేశ నిర్మాణంలో క్రియాశీలకమైన పాత్ర పోషించికూడు,గూడు, గుడ్డఅనే నినాదంతో నింగికి రాకెట్లు పంపేస్థాయికి టెక్నాలజీ చదువుని, విజ్ఞానాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. రైతులకు సాగు, తాగునీటిని అందించి రైతాంగాన్ని బలోపేతం చేసిందన్నారు. బీజేపీ దేశాన్ని రాజ్యాంగాన్ని వ్యవస్థలను నాశనం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యుగంధర్, భాష,నారాయణస్వామి, శేఖర్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ధర్మవరం క్రీడాకారుల ఎంపిక

ధర్మవరంటౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త



జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారులు

విజయవాడలో గత నెలలో జరిగిన రాష్ట్రసాయి బాస్కెట్బాల్ పోటీలలో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపికైనట్టు ఉమ్మడిజిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోషియేట్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఎంపికైన దర్మవరం క్రీడాకారులు విజయ్ తరుణ్, కిరణ్మయి జనవరి 1వతేదీ నుంచి 6వ తేదీ వరకు రాజస్తాన్లో జరిగే 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ అండర్10 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. దీంతో ఆదివారం ఎంపికైన క్రీడాకారులను శెట్టిపి జయచంద్రారెడ్డి, ధర్మాంబ బాస్కెట్బాల్ అసోషియేషన్ పట్టణ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ్ తుల్లా, కోచ్ సంజయ్, ఆత్మీయ ట్రస్టుసభ్యులు హర్షిత్, ప్రణవ్ లు అబినందించారు. జాతీయస్థాయి పోటీలలో కూడారాణించి ధర్మవరంకు పేరుప్రతిష్ఠలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## వైద్య ఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

అమరాపురం డిసెంబర్ 28ప్రభాతవార్త



వైద్య పరీక్ష చేస్తున్న డాక్టర్ దృశ్యం

అమరాపురం పట్టణం లోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఆదివారం అమరాపురం వైద్య ఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు అనుభవజ్ఞులైన చిత్రదుర్గం నుండి స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ జ్యోతి విజయ్ కుమార్, పావగడ జనరల్ ఫిజీషియన్ వ్యాధి నిపుణులు డాక్టర్ ఓంకార్ నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా విచ్చేసినరోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరం కూటమి సభ్యులుడాక్టర్ బసవరాజు, అజయ్‌కుమార్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. దాదాపు 200మంది దాకా వివిధ రోగాలతో వచ్చిన ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించారు. ప్రతినెల 4 ఆదివారం వైద్య ఆరోగ్యమైత్రి కూటమి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని సభ్యులు తెలిపారు.

## సనాతన హిందూ ధర్మం ఎంతో గొప్పది

-ఉరవకొండలో ఘనంగా జరిగిన 'హిందూ సమ్మేళనం'లో వక్తలు

-హాజరైన కళ్యాణిస్వామి, శ్యామలమ్మ మాతాజీ, వేణుగోపాలనాయుడు

-ఉరవకొండ పట్టణం, గ్రామాల నుండి భారీగా వచ్చిన ప్రజలు

ఉరవకొండ, డిసెంబరు 28 ప్రభాతవార్త



హిందూ సమ్మేళనంలో మాట్లాడుతున్న కమ్మరచేడు మఠం కళ్యాణిస్వామి



అమ్మ తొలిదైవం సంస్థ విద్యార్థుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన దృశ్యం



పెద్దఎత్తున భారీగా హాజరైన ప్రజలు

భారతదేశ సనాతన హిందూ ధర్మం ఎంతో గొప్పదని వక్తలు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పట్టణంలోని పోలీస్ మైదానంలో ఆదివారం సాయంత్రం 'హిందూ సమ్మేళనం' ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బళ్లారి కమ్మరచేడు మఠం కళ్యాణి స్వామి, జగదీశ్వరి అమ్మవారి ఉపాసకులు శ్యామలమ్మ ముఖ్య అతిథులుగా, ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవహ వేణుగోపాలనాయుడు ప్రధాన వక్తగా హాజరయ్యారు. తొలుత భరతమాత చిత్రపటానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మ, హిందూ సంస్కృతని అందుకే స్వామి వివేకానంద హిందువులుగా జీవించు-హిందువునని గర్వించు అని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఈ లక్ష్యంతోనే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925లో స్థాపించగా నేటి వరకు పనిచేస్తోందన్నారు. ఈ ఏడాదితో ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. కుటుంబ వ్యవస్థ, దేవాలయ వ్యవస్థ, సామాజిక సమరసతతో మనమంత హిందువులం-బంధువులం అనే ఆత్మ విశ్వాసాన్ని కల్పించడమే హిందూ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. భారత దేశం ఔనత్యం, హిందూ సనాతన ధర్మ యొక్క గొప్పతం ప్రపంచ వ్యాప్తమైందన్నారు. హిందూ సమ్మేళనం సందర్భంగా అమ్మతొలి దైవం సాంస్కృతి, సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్ ఆధ్వర్యలంలో చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన, బృందావనం మహిళా కోలాటం వారిచే సాంస్కృతి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనాలి

-ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ బి.మహానంది

-అట్టహాసంగా అనంతపురం జూడో లీగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు



జూడో టోర్నమెంటులో తలబడుతున్న విద్యార్థులు

ఉరవకొండ, డిసెంబరు 28 ప్రభాతవార్త

చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని క్రీడలతో మానసిక వికాసం, శారీరక ధారుడ్యం, పోటీ తత్వం పెరుగుతుందని ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ బి.మహానంది అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో ఆదివారం అనంతపురం జూడో లీగ్‌లో భాగంగా ఉరవకొండ జోనల్ లెవెల్ జూడో ఛాంపియన్‌షిప్ 2025-26 ఫర్ బాయ్స్ అండ్ గర్ల్స్ పోటీలు అట్టహాసంగా జరిగాయి. పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా సీఐ బి.మహానంది మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు వారి సొంతమవుతుందన్నారు. ఎన్ఐఎస్ జూడో కోచ్ సాకే పురుషోత్తం, జూడో క్లబ్ ఇంచార్ , పీడీ హలీమా మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ జూడో క్రీడాకారులకు, టోర్నమెంట్ నిర్వహణకు ఎంతో సహకారం అందిస్తోందన్నారు. జోనల్ లెవెల్ టోర్నమెంటులో మోదటి స్థానంలో నిలిచిన 10 మంది బాలురు, 10 మంది బాలికలు అనంతపురం ఆర్డీటీ స్టేడియంలో జరిగే సెంట్రల్ జోన్ టోర్నమెంటులో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు రాఘవేంద్ర, మంజునాథ్, నాగేంద్ర, కృష్ణ, జనార్ధన్, శివకుమార్, అనీత తదితరులు పాల్గొన్నారు.

**జోనల్ లెవెల్ పోటీల్లో విజేతలు వీరే :** ఉరవకొండ జోనల్ లెవెల్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీల విజేతల వివరాలిలా ఉన్నాయి. 25 కేజీల విభాగంలో కిషోర్ (బంగారు) వేణు, (రజత) విజయ్ (కాంస్య) పతకాలు సాధించారు. 30కేజీల విభాగంలో మణికంఠ (బంగారు), సాయి (రజత), కె.అనీష్ కార్తికేయ (కాంస్య) పతకాలు సాధించారు. మైనస్ 35 కేజీల విభాగంలో సుదీప్ (బంగారు), రేవంత్ (రజత) ప్రదీప్ (కాంస్య), 40 కేజీల విభాగంలో సాయి గణేష్ (బంగారు), రేవంత్ (రజత), చంద్ర (కాంస్య), 45 కేజీల విభాగంలో మహిధర్ (బంగారు), శంకర్ (రజత), అభిలాష్ (కాంస్య), 50 కేజీల విభాగంలో ప్రణయ్ (బంగారు), మను (రజత), జాన్‌కుమార్ (కాంస్య), 55 కేజీల విభాగంలో నరసింహులు (బంగారు), విజయ్ (రజత), యశ్వంత్ (కాంస్య), మైనస్ 60 కేజీల విభాగంలో టోని (బంగారు), ఉమంత్ (రజత), మైనస్ 66 కేజీల విభాగంలో హర్ష (బంగారు), నరసింహులు (రజత), 66 ప్లస్ కేజీల విభాగంలో నాగభూషణ్ (బంగారు), వంశీ (రజత) పతకం సాధించారు. బాలికల విభాగంలో 23 కేజీల విభాగంలో పల్లవి, 27 కేజీల విభాగంలో ప్రత్యూష, 32 కేజీల విభాగంలో చంద్రకళ, 36 కేజీల విభాగంలో సుమిత్ర, 40 కేజీల విభాగంలో షర్మిల, 44 కేజీల విభాగంలో సమంత, 48 కేజీల విభాగంలో తనూజ, మైనస్ 52 కేజీల విభాగం సింధు, మైనస్ 57 కేజీల విభాగంలో పుష్పలత, ప్లస్ 57 విభాగంలో సుమిత్ర బంగారు పతకాలు సాధించారు.

## ఒక్క కాగితం కూడా మిస్ కాకుండా భద్రం చేస్తాం..!

-సబ్‌జైలులో రికార్డు గదిని పరిశీలించిన తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, డిసెంబరు 28 ప్రభాతవార్త



సబ్‌జైలులో ఏర్పాటైన రికార్డుల గదిలో రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

తహశీల్దార్ కార్యాలయ రికార్డు గదిలో ఎన్నో విలువైన పుస్తకాలు, రికార్డులు, చట్టాలకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయని అందులో ఒక్క కాగితం కూడా మిస్ కాకుండా భద్రపరుస్తామని తహశీల్దార్ ఎన్ . మహబూబ్‌బాషా అన్నారు. మూతబడిన సబ్‌జైలులోకి రెవెన్యూ రికార్డుల గదిని మారుస్తున్న విషయం తెలిసింది. ఈక్రమంలో ఆదివారం ఆయన సబ్‌జైలులో ఏర్పాటు చేసిన రికార్డు గదిని, అందులోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్. మహబూబ్‌బాషా విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి రికార్డును కంప్యూటరీకరణ (డిజిటలైజేషన్) కూడా చేయించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ రికార్డుల గదిలో బ్రిటీష్ కాలంలో చేసిన చట్టాలు, వాటిని ఎలా అమలు చేయాలి, భూములు, భవనాలు వాటికి సంబంధించిన సమాచారంతో కూడిన పుస్తకాలు, డాక్యుమెంట్లు ఉన్నాయని వివరించారు. ఆయన వెంట ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ అశ్వర్థనారాయణ సిబ్బంది ఉన్నారు.

## అంబరాన్నంటిన అమిలినేని త్రయాక్ష్ జన్మదిన వేడుకలు

త్రయాక్ష్ ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు, మిత్రులు, రాజకీయ నేతలు.

కళ్యాణదుర్గం డిసెంబర్ 28 ప్రభాతవార్త



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే మనవడు త్రయాక్ష్ పుట్టిన వేడుకల చిత్రాలు



కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ముద్దుల మనవడు, అమిలినేని యశ్వంత్ తనయుడు అమిలినేని త్రయాక్ష్ పుట్టినరోజు ఆదివారం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఇంట అంబరాన్ని అంటిన సంబరాలతో అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆహ్వానంతో స్వగృహం బృందావనంకువిచ్చేసిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందురా రెడ్డి, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారధి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శీనప్ప, మాజీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, పలువురు రాజకీయ నాయకుల రాకతో పుట్టినరోజు వేడుకల వేదిక ప్రాంగణం కళకళలాడింది.త్రయాక్ష్ ను అభినందించేందుకు చిన్నారుల సైతం పాల్గొని సందడి చేశారు. ఎస్సార్ కంపెనీ ప్రతినిధులు బంధువులు మిత్రులు పుట్టినరోజు వేడుకకు రావడంతో ఆ వేదికకి శోభ వచ్చింది. రాత్రి సమయంలో జరగడంతో విద్యుత్ దీపాల కాంతులతో అదిరిపోయిన డెకరేషన్లతో పుట్టినరోజు వేడుకలు కొత్త వెలుగులు నింపాయనడంలో సందేహం లేదు.

